నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | మార్చి 09, 2024 | www.navatelangana.com

హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్


5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్, బ్యాంకింగ్, అర్అర్బి, యస్ ఎస్‌సి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెంటనే హాల్ టికెట్ స్టడీ సర్కిల్ వెబ్సైట్ tsstudycircle.co.in నందు డౌన్ లోడ్ చేసుకోవాలని, పోటీ పరీక్ష మార్చి 10న ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తీసుకురావాలని,సెల్ ఫోన్లు, కాలికిలేటర్లు, స్మార్ట్ వాచీలు అనుమతించబడవని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం శ్రీ చైతన్య హై స్కూల్ దేవరకొండ రోడ్ సాగర్ రోడ్‌లో ఉంటుందని, అభ్యర్థులు అర్ధగంట ముందు చేరుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 8465035932, 9603167257,9010895239 నెంబర్లకు సంప్రదించాలనే తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

నవతెలంగాణ- చింతపల్లి

తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ చేసిన ఉద్యమ నాయకులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుల రాష్ట్ర నాయకులు తేరేటిపల్లి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలోని కురుమేడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా బానిస సంకెళ్ల నుండి ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను, రాష్ట్ర నాయకులు ఉద్యమకాలను మర్చిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి లో ప్రతి గ్రామంలో ఉద్యమకారాన్ని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, వృద్ధులు వితంతుల వికలాంగుల మాదిరిగానే , తెలంగాణ ఉద్యమకారులకు ఆసరా పెన్షన్ అందజేయాలని, బ్యాంకు నుండి ఎలాంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా... రఘువీర్‌రెడ్డి..!



జరుగునున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ అధిష్టానం శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా 39 మందితో తొలి జాబితా ప్రకటించగా తెలంగాణ నుంచి నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. జహీరాబాద్ కు సురేష్ షట్కార్, మహబూబ్‌నగర్ వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్‌కు బలరాం నాయక్ నల్గొండ పార్లమెంటు స్థానానికి రఘువీర్ రెడ్డి కుందూర్ పేర్లను ఖరారు చేశారు ఈ విషయాన్ని ఢిల్లీలో ఏఐసీసీ కార్యదర్శి కేసి వేణుగోపాల్ విడుదల చేశారు. తొలి జాబితాలోని నల్గొండ స్థానానికి రఘువీర్ రెడ్డి పేరు ఖరారు చేశారు.

- తొలి జాబితాలోనే పేరు ఖరారు
- సీఎం స్నేహితుడు కావడంతో అవకాశం
- కలిసి వచ్చిన తండ్రి జానా రెడ్డి లాబీయింగ్
- పటేల్ రమేష్ రెడ్డికి హ్యాండ్ ఇచ్చిన అధిష్టానం

నవతెలంగాణ- మిర్యాలగూడ

గత అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ స్థానానికి రఘువీర్ రెడ్డి ఆశించినప్పటికీ అధిష్టానం భుజగించడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ సమయంలోనే నల్గొండ పార్లమెంటు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో నల్గొండ పార్లమెంటు స్థానానికి ఆయన పేరు ఖరారు చేసినట్లు తెలియ వచ్చింది. కాగా పార్లమెంట్ ఎన్నికల రాజకీయం మొదలైనప్పటి నుంచి నల్గొండ పార్లమెంటు స్థానానికి రఘువీర్ రెడ్డికి కేటాయిస్తారని ముందు నుంచే ప్రచారం నడుస్తుంది. కాంగ్రెస్ అధిష్టానం నల్గొండ పార్లమెంటు స్థానానికి సీరియస్ నాయకులు కుందూర్ జానారెడ్డికి పోటీ చేయాలని అధిష్టానం సూచించినప్పటికీ తనకు బదులు తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని బలంగా కోరడంతో అవకాశం దక్కినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉండడంతో పాటు మిత్రుడుగా, వ్యాపార భాగస్వాముడిగా ఉండడంవల్ల పార్లమెంటు స్థానానికి టికెట్ దక్కిందని పలువురు కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. నల్గొండ పార్లమెంట్ స్థానానికి చాలామంది పోటుపడినప్పటికీ చివరకు రఘువీరారెడ్డినే ఖరారు చేశారు.

పటేల్ రమేష్ రెడ్డికి హ్యాండ్ ఇచ్చిన అధిష్టానం

నల్గొండ పార్లమెంటు టికెట్ ఆశించిన సూర్యాపేట కాంగ్రెస్ నాయకుడు పటేల్ రమేష్ రెడ్డికి అధిష్టానం మరోసారి హ్యాండిచ్చింది. 2018,2023 అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ పార్లమెంటుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ చివరి సమయంలో ఆయనకు హ్యాండు ఇచ్చి అప్పుడు హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డికి టికెట్ ఇచ్చి పోటీ చేయించారు. ఆయన ఎంపీగా గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చివరి వరకు తీవ్ర ప్రయత్నం చేసిన పటేల్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా దామోదర్ రెడ్డికి అవకాశం కల్పించింది. దాంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయనను పోటీ నుంచి తప్పించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకులు మల్లు రవి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రంగంలోకి దిగి భుజగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ స్థానానికి అవకాశం కల్పిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో పోటీనుంచి తప్పుకున్నారు. చివరి వరకు తనకు టికెట్ వస్తుందని ఆశించిన పటేల్ రమేష్ రెడ్డికి అధిష్టానం మరోసారి మోసం చేసింది. ఇప్పుడు పటేల్ రమేష్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

కుందూరు రఘువీర్ రెడ్డి బయో డేటా

కుందూరు రఘువీర్ రెడ్డి తండ్రి జానారెడ్డి
వయస్సు:- 44 (2-01-1980)
విద్యార్హత:- డిగ్రీ
వృత్తి:- వ్యాపారం
భార్య పేరు:- లక్ష్మి ఇద్దరు పిల్లలు 1.ఈశాన్వి 2. గౌతమ్ రెడ్డి
2009లో యూత్ కాంగ్రెస్ స్టేట్ మెంబర్
2014లో పీసీసీ సభ్యులు, 2018 పీసీసీ సభ్యులు
2021 పీసీసీ జనరల్ సెక్రెటరీ

నల్లగొండలో ... రూ.326 కోట్లతో అభివృద్ధి పనులు



- పేదవారికి ఇండ్లు నిర్మించి ఇస్తాం
- 700 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు
- యువత కోసం రాబోయే రెండు నెలల్లో జాబ్ మేళా
- ఆసుపత్రిలో నిరుపేదలకు అన్నపూర్ణ క్యాంటీన్లు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్గొండ పట్టణంలో రూ.326 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,నల్గొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు.ముషంపల్లి డబల్ రోడ్డు కు 100 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించామని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్‌మేళా నిర్వహించామన్నారు. రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్ఎల్‌బిసి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు చేయించామని, త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ పట్టణంలోని ప్రతిక్ రెడ్డి జూనియర్ కళాశాల వద్ద, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు. హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదల కు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- 4.6 తులాల బంగారం, బైకు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ



నవతెలంగాణ- మిర్యాలగూడ

మద్యానికి బానిసై జల్సాల అలవాటై చైన్‌స్నాచింగ్ దొంగతనాలు చేస్తున్న ఇరువురి ముఠా ను అరెస్టు చేసి వారి వద్ద బంగారం బైకు సెల్ ఫోన్లు స్వాధీనపరుస్తున్నట్లు డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. వరసకు బావ బామ్మర్దులైన తిప్పర్తి మండలం గంగన్న పాలెం కు చెందిన ఈద సతీష్, పెద్దవూర మండలం పెద్దగూడెంకు చెందిన జింకల నాగరాజులు కుటుంబ సభ్యులతో కలిసి నల్గొండలో నివాసముంటున్నారు. వీరు మద్యానికి బానిసై జల్సాలు చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 10న నకిరేకల్ శివారులో పశువులు కాసేందుకు వెళ్లిన వృద్ధ మహిళ మెడ నుంచి 6.2 గ్రాముల బంగారం గొలుసును ఎత్తుకెళ్లారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25న ఎల్లమగూడెంలో ఒంటరిగా ఉన్న మహిళా మెడలో నుంచి 4.84 గ్రాముల గొలుసును ఎత్తుకెళ్లారు. ఈ నెల 3 న పెద్దవూర మండలం పెద్దగూడెం వద్ద లక్ష్మమ్మ గుడి నుంచి వస్తుండగా మూడున్నర తులాల బంగారం గొలుసును చైన్ స్నాచింగ్ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున పెద్దవూర మండలం వై జంక్షన్ వద్ద ఎస్సై సంపత్ వాహనాలు తనిఖీ చేస్తుండగా బైకు పై వెళుతున్న ఇద్దరిని ఆపి విచారించగా దొంగతనాలు విషయం వెలుగులోకి వచ్చింది. వీరి వద్ద నుండి 2.20 లక్షల విలువ చేసే 4.6 గ్రాముల బంగారం, హోండా బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును చేదించడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో సీఐ బీసన్న ఎస్సై సంపత్, హెడ్ కానిస్టేబుల్స్ ఆనంద్ యోగి, కిషన్ రాజు, కోటయ్య, రవి, నాగరాజు, జావీద్, హోంగార్డులు మధు, రాంబాబు, మట్టయ్య, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి



నవతెలంగాణ- హాలియా

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ గౌడ్ , సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. అంతర్ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

అనుముల మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు సుమతీ పురుషోత్తమ్ ను మరియు హెల్త్ అసిస్టెంట్ గీతను పిఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎంపీపీ సుమతీ పురుషోత్తమ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆధునిక యుగంలో మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అగ్రభాగాన నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పరిషత్ అధ్యక్షురాలు సలహాదారు ఆవుల పురుషోత్తమ్ యాదవ్, సిద్దార్థ్ రెడ్డి ఆర్ పి ఎస్, అనుముల మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్, షేక్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా రాజు

నవతెలంగాణ -దేవరకొండ

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా ముకురోజు రాజును నియమిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన రాజు గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ఎస్ యుఐ లో పనిచేశారు. తన నియమానికి సహకరించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జి కొర్ర రాంసింగ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిజూలూరి ధనలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ ,ఎంపీపీ జాను యాదవ్ , మాజీ సర్పంచ్ కడారి అయ్యన్నతదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

ఆర్థికస్వావలంబన దిశగా అడుగులు వేయాలి

- ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ- దేవరకొండ

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం మైనంపల్లి లో ప్రభుత్వ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శక్తి సూపర్ షి, మరియు ఇందిరా ఫెలో. యువజన కాంగ్రెస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఉక్కుమహిళ ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కళాశాల మహిళ అధ్యాపకులను.ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెనుధర్ రెడ్డి, కొండ్ర శ్రీశైలం యాదవ్వం, చందంపేట ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ బుజ్జి,మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడు పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జూలూరి ధనలక్ష్మి, కొర్ర రాంసింగ్ నాయక్, సూపర్ శక్తి షి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇందిరా ఫెలో,మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, ఎంపీటీసీ వడిత్య బిక్కు నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మీ , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరిక్రిష్ణ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళ వయోవృద్ధుల ఆశ్రమ అధ్యక్షురాలు ఎం. సంధ్యారెడ్డి నీ సన్మానించారు. వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ శశికళను ,మహిళా సిబ్బందిని సన్మానించారు .కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, కంబాలపల్లి వెంకటయ్య, భాస్కరాచారి, అంకం చంద్రమౌళి ,నాగయ్య, శ్రీనివాస్, ఆలంపల్లి శ్రీనివాసులు, ఎండి అబ్దుల్ కలాం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కైలాసనాథునికి పూజలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



మహాశివరాత్రి సందర్భంగా ముషంపల్లి రోడ్డులో ఉన్నటువంటి పోతురాజు గుట్ట మీద కొలువైన శ్రీ కైలాసనాథ స్వామికి శుక్రవారం తెల్లవారుజాము నుండే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి మరియు కమిటి సభ్యులు పక్కీర్ మోహన్‌రెడ్డి,నూకల వెంకటనారాయణరెడ్డి, బైరెడ్డి నర్సిరెడ్డి, బైరెడ్డి విజయసింహారెడ్డి, పులసాని వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ దేవస్థానంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

సాగర మాత జాతరకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆంధ్ర రాష్ట్రం నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్‌లో మేరీ మాత మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.సాగర్ ఒడ్డున వెలిసిన మేరీమాతను సాగర్ మాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందు -ముస్లిం మతాల వారి నీరాజనాలు సైతం అందుకుంటు వందలాదిమంది భక్తులు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాలకు రెండవ రోజు శుక్రవారంనాడు అధిక సంఖ్యలో భక్తులు మేరీమాతను దర్శించుకుని తమ మొక్కు బడులు చెల్లించుకుంటున్నారు.సాగర్ మాత పుణ్యక్షేత్రంలో దివ్య సత్రఫ్ సాధన నిత్య ఆరాధనలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి. మేరీమాత ఉత్సవాల్లో పాల్గొనేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రైట్ బ్యాంక్ చేరుకుంటున్నారు.

నియోజకవర్గ ప్రజలందరిపై కరుణాకటాక్షాలు ఉండాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు, మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు, ఎమ్మెల్యే వేముల వీరేశం సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శివరాత్రి రోజున ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆచారం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, నాయకులు నేతగాని కృష్ణ వడ్డె భూపాల్ రెడ్డి సత్తయ్య గద్దం పశుపతి పోతులపాటి రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

ఎంపీ సీటుపై బీజేపీ కసరత్తు..!

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే టార్గెట్..?
- ఆసక్తికరంగా మారిన సైదిరెడ్డి నిర్ణయం

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

బీజేపీ ఎంపీ సీటుకోసం బీఆర్ఎస్ నాయకులకు గాలం వేస్తోంది. కేవలం పార్టీ మారడమే కాదు.. ఏకంగా ఎంపీ టిక్కెట్ ఆఫర్ కూడా జరుగుతుంది. బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో కొత్త అస్త్రాలకు పదును పెడుతుంది. సొంత పార్టీ నేతలతోపాటు పక్క పార్టీల్లోని వాళ్ళ మీద కూడా ఓ కన్నేసి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు శానంపూడి సైదిరెడ్డిని కూడా ట్రాక్ చేస్తున్నట్టు ప్రచారం సాగుతుంది. గతంలో హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో గెలిచి శాసనసభలోకి అడుగుపెట్టిన సైదిరెడ్డి తాజాగా ఎలక్షన్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తంకుమార్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఓటమి తర్వాత నియోజకవర్గానికి దూరంగా ఉంటున్న సైదిరెడ్డి పార్లమెంట్ ఎన్నికల పేరుతో మళ్లీ తెరమీదికి వచ్చారు. నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఆయన పేరు ప్రచారం జరిగింది. కానీ... రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిస్థితులతో ఆయన తన మనసు మార్చుకున్నట్లు సమాచారం. ఓటమి తర్వాత నియోజకవర్గానికి దాదాపు దూరంగా ఉంటున్న సైదిరెడ్డి తాజాగా బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ టూర్ కు కూడా వెళ్లకపోవడం చర్చకు దారి తీసింది. రాష్ట్ర స్థాయిలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు దూరంగాను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో కూడా గ్యాప్ ఉండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సమావేశాలకు, కార్యక్రమాలకు శానంపూడి అంటీముట్టనట్టుగానే ఉంటున్నారు. దీన్ని ఆసరా చేసుకుని సైదిరెడ్డిని బీజేపీ ట్రాక్ చేసి తమ దారికి తెచ్చుకుంటున్నట్టు తెలిసింది. ఆయనకు బీజేపీ ఎంపీ టికెట్ ఆఫర్ చేసినట్లు సమాచారం.

అయితే కాషాయ పార్టీ ఇస్తున్న ఆఫర్ పై మాజీ ఎమ్మెల్యే ఎటూ తేల్చు కోలేకపోతున్నట్లు తెలుస్తుంది. సైదిరెడ్డి పార్టీ మార్పు వ్యవహారం రెండు పార్టీలలో చర్చ జరుగుతుండగా ఆయన అధికారంలో ఉన్నప్పుడు విపక్ష పార్టీలకు చెందిన నేతలను, సొంత పార్టీలో తన వ్యతిరేక వర్గాన్ని వేధింపులకు గురిచేసిన అంశాలను కొందరు తెరపైకి తీసుకొస్తున్న ట్లు సమాచారం. మఠంపల్లి మండలంలోని సర్వే నంబర్ 540లో గిరిజన భూముల ఆక్రమణలకు వ్యతిరేకంగా అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగారు. గిరిజనులకు మద్దతుగా ఆందోళన చేసిన సందర్భంలో ఆయనపై జరిగిన దాడి, పలువురి పైన నమోదైన కేసులకు కారకులు ఎవరని కొందరు బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బీజేపీ పెద్దలు గతం గతహ అంటారా లేక దాన్ని మనసులో ఉంచుకుని బ్రేక్ లేస్తున్నారని సమాచారం. ఈ వివాదాలతో సైదిరెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | మార్చి 09. 2024 | www.navatelangana.com

మహిళా కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్స పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరి మండలకేంద్రంలోని చౌరస్తాలో పూలబండి, పండ్ల వ్యాపారం చేసుకుంటున్న మహిళ కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి మాట్లాడుతూ మానవజాతి మనగడకు ప్రాణం పోసేది మహిళ అని, వారిని గౌరవించాలన్నారు.అనంతరం మహిళా కార్మికులకు అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్ క్లబ్ సభ్యులు సుందర్, గిరి, సోమేశ్వర్, రమేష్, ఐత శ్రీనివాస్, మహిళా కార్మికులు నిర్మల, ఎల్లమ్మ, ముత్తమ్మ, సుగుణ, రేణుక, స్వరూప, యాదమ్మ, పద్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సాగర్ నీరు రాకపోవడంతో రబీ సీజన్‌లో సాగుచేసిన వరి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఎండిపోయిన వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్లు, బావులపై ఆధారపడి వరి నాట్లు వేసుకున్న రైతులు పంట చివరిదశలో బోర్లు, బావులు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోతున్నారని నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి చెరువులు కుంటలు నింపి ఒక తడి నీరు ఇచ్చినా ఇంత నష్టం జరిగేది కాద ని అన్నారు. అధికారులు పంట నష్టంపై అంచనా నష్టపరిహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పింగళి వెంకటరెడ్డి, దేవరం నవీన్‌రెడ్డి, దేవరం పురుషోత్తంరెడ్డి, దేవరం నర్సిరెడ్డి, పెద్దిరాజు, శ్రీను పాల్గొన్నారు.



'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

క్రీడలతో మానసికోల్లాసం పొందవచ్చని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు అన్నారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని శ్రీ త్రికూటేశ్వర ఆలయం వద్ద శివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్డీఆర్ కప్ క్రీడలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు నారాయణ కృష్ణరెడ్డి,ఏపూరి నగేష్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

నవతెలంగాణ-చివ్వెంల

బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గుంపుల గ్రామంలో గత నెలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వికలాంగుల సంక్షేమానికి పైసా కేటాయించని తీరును నిరసిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో కండ్లకు నల్లగంతలు కట్టుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమాజానికి ఎప్పటినుంచో ఉద్యోగాల్లో నాలుగు శాతం, విద్య అవకాశాల్లో ఐదు శాతం, ప్రభుత్వ పథకాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు అమలవుతుంటే రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం వారే కొత్తగా రిజర్వేషన్లు తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లు కపట ప్రేమ నటిస్తుందన్నారు. బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి పైసా కేటాయించని ముఖ్యమంత్రి వికలాంగుల సమాజానికి సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.వారి పట్ల చిత్తశుద్ధి ఉంటే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడంతో పాటు రాజ్యాధికారంలో వికలాంగులను భాగస్వాములు చేయాలని డిమాండ్‌చేశారు.ఏండ్ల తరబడిగా రాజ్యాధికారానికి దూరమైన వికలాంగుల సమాజానికి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క పార్లమెంట్ స్థానానైనా కేటాయించేందుకు చొరవచూపించి వికలాంగుల పక్షపాతిగా నిలబడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమస్యలతో అల్లాడిపోతున్న వికలాంగుల సంక్షేమానికి రూ.3వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కోరారు.వికలాంగుల పక్షపాతిగా రేవంత్‌రెడ్డి సర్కారు నిలవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు,జిల్లా నాయకులు మున్న మధుయాదవ్, గోగుల శేఖర్‌రెడ్డి, గుంటి శివకుమార్, వెంకన్నభిక్షం, ఆరూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో కళాకారులను నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గోపబోయిన వెంకటేశ్వర్లు, అధ్య క్షులుగా గొట్టేముక్కుల రాములు, ఉపాధ్యక్షులుగా సోమగాని రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా రాళ్లబండి రామారావు, సహాయ కార్యదర్శిగా భద్రాచలం, సోమగాని చిన్న ప్రధాన కార్యదర్శిగా బండ చెన్నకేశవులు, కోశాధికారిగా జానీ సైదా, సభ్యులుగా నాగయ్య, ఉండేటి కిషోర్‌ను ఎన్నుకున్నారు.

శివుడి వేషధారణలో చిన్నారి

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలోని కూరెళ్ళ చంద్రశేఖర్ శ్రీలక్ష్మి దంపతుల కుమారుడు అక్షిత్‌ని మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని శివుని వేషధారణలో అలం కరించారు. ఆరు నెలల బాలునికి శివుడి వేషధారణ వేసి తల్లిదండ్రులు వారికి శివుడిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.



మహిళల రక్షణ కోసం నూతన చట్టాలు తీసుకురావాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళల రక్షణ కోసం నూతన చట్టాలు తీసుకురావాలని ఐద్వా డివిజన్ మాజీ అధ్యక్షురాలు కుక్కడపు నళిని అన్నారు.శుక్రవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలపై బాలికలపై రోజు రోజుకి అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, కట్టడికి నూతన చట్టాలు తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో గురజాల తిరుపతమ్మ, పుష్ప కుమారి, బుజ్జి, అనంత సైదమ్మ ,నాగలక్ష్మి, రంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



కరువు మండలాలను ప్రకటించాలి

- కరువు సహాయక చర్యలు చేపట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తీవ్రవర్షాభావ పరిస్థితుల వల్ల ఎగువ ప్రాంతాల నుండి నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రాకపోవడం మూలంగా సాగర్‌ఎడమ కాలువ, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్ల రాకపోవడంతో జిల్లాలో లక్షలాది ఎకరాలలో వరి పంట పూర్తిగా ఎండిపోయిందని, ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని,కరువు మండలాలను ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక మల్లువెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా జలాశయాలలో నీరు లేకపోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో అలాగే ఎస్సారెస్పీ కాలువపరిధిలో నీళ్ల విడుదల చేయకపోవడంతో రైతాంగం నాటుబెట్టిన లక్షల ఎకరాల పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సారెస్పీ కాలువ పరిధిలోని పొలాలు పొట్ట దశలో ఉన్నాయని వెంటనే ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.20వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో అనేక మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు.కరువులో రైతులను, వ్యవసాయ కార్మికులను, చేతి వృత్తుదారులను ఆదుకునేందుకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.వ్యవసాయ కార్మికులను, చిన్న,సన్న కారు రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం గ్రామాలలో విస్తృతంగా ఉపాధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.తెల్లరేషన్ కార్డులు లేక జిల్లాలో వేలాది కుటుంబాలు సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్ కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో వేలాది కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడంతో పథకాలు అందక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయిస్తామని, భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12వేలిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదన్నారు.ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'మండలంలో మంచినీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తా'



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలో మంచినీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తానని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వర్షభావ పరిస్థితుల వల్ల చెరువులు, బావులు, బోర్లు ఎండిపోయాయని, కొన్ని గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడిందన్నారు.దీనిపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యదర్శులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన బోర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొన్ని గ్రామాలు నల్లబండగూడెం, గుడిబండ, అల్వాల్‌పురం, బీక్యాతండా, రామలక్ష్మీపురం, ఎర్రవరం,కూచిపూడితండా, చిమిర్యాల, ద్వారకుంట గ్రామాలలో ఒక్కొక్కటి రూ.220000తో ఆయా గ్రామాలలో బోర్లు యుద్ధప్రాతిపదికన వేయిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎర్రవరం,కూచిపూడితండా, చిమిరియాల, ద్వారకుంట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా వంటగదుల నిర్మాణం ఒక్కొక్కటి రూ.3 లక్షలతో నిర్మాణం చేబడుతున్నట్లు తెలిపారు. దొరకుంట, గణపవరం రెండు పాఠశాలలకు, ఎర్రవరం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక్కొక్కటి లక్ష రూపాయల తోటి విద్యార్థులకు టాయిలెట్స్ నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల బ్రహ్మయ్య, చత్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నాణ్యతాప్రమాణాలతో వాటర్‌ప్లాంట్ నిర్మించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వయం ఉపాధిపథకాలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని, నాణ్యతాప్రమాణాలతో వాటర్‌ప్లాంట్‌ను నిర్మించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామిరెడ్డి పాలెం రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన దేవస్మిత హైడ్ర వాటర్‌ప్లాంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.వాటర్ ప్లాంట్ లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసి వాటర్ ప్లాంట్ కు పేరు తేవాలన్నారు .మరో ముఖ్యఅతిథి డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో వాటర్‌ప్లాంట్ నిర్వహించాలన్నారు. వ్యాపారధోరణితో కాక సేవా దృక్పథంతో ప్రజల ఆరోగ్యాలకు నష్టం కలగకుండా మంచినీటిని అందించాలన్నారు.ఈ సందర్భంగా అతిథులను ప్లాంట్ యజమానులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఆర్డీవో సీహెచ్. సూర్యనారాయణ , చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, వంగవీటిరామారావు, ప్లాంట్ యజమానులు సందేశి, శ్రీనివాసరాజు, శ్రావణి, సరికొండ కిరణ్, రాజు హిమబిందు, విలాసకవి రామరాజు, సరికొండ శ్రీనివాస్‌రాజు, విలాసకవి నర్సరాజు,విలాసకవి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

10న భవన నిర్మాణ కార్మికుల సమావేశం

నవతెలంగాణ-మద్దిరాల

ఈ నెల 10న జరిగే భవన నిర్మాణ కార్మికుల సమావేశం ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఫ్‌టీయూ నాయకులు నాగేల్లి రామ నరసయ్య, మాదాసు యాదగిరి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు మరికంటి ఉపేందర్, కిరణ్, ఉండది ఉపేందర్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య శంకుస్థాపన చేశారు.మండల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, మాజీ సర్పంచ్ సుందర్రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్,బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ


నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడి బండ గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, వెంకటాచారి, నాగిరెడ్డి, ఈర్ల నర్సింహారెడ్డి, కుక్కడపు నాగరాజు,సైదులు, రామకృష్ణారెడ్డి, ఎస్‌కె.రఫీ పాల్గొన్నారు.



నల్లగుట్టపై వెలిసిన శివుడు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని సర్వారం గ్రామంలోని క్రషర్ మిల్ దగ్గర గల నల్లగుట్టలో మహాశివరాత్రి రోజు స్వయంబులింగేశ్వర స్వామి వెలిశాడు. గ్రామానికి చెందిన పగిడి గోపికి గురువారం రాత్రి కలలో కనిపించి చెప్పడంతో వచ్చి చూడగా బ్రహ్మసూత్రంతో ఉన్న శివలింగం కనిపించడంతో ఊర్లో వాళ్ళకి సమాచారం ఇచ్చాడు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి శివుని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి రోజు శివుడు వెలవడం పట్ల గ్రామస్తులు, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దేవుణ్ణి చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు.శుక్రవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నల్లగుట్ట వద్దకు వెళ్లి కొబ్బరికాయ కొట్టి అనంతరం పుట్ట లోనికి చూడగా సూర్యకిరణాలు పడడంతో పుట్టలో బ్రహ్మసూత్రంతో శివలింగ రూపంలో దర్శనం ఇవ్వడం జరిగిందని, వెంటనే గ్రామస్తులకు ఫోన్‌లో సమాచారాన్ని చేరవేశాడు.వచ్చి చూసి నిజంగానే భగవంతుడు వెలిశాడని వేద పండితులకు సైతం సమాచారాన్ని చేరవేశారు. గోపి ఇటీవల పీజీటీ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

గ్రామసభ

నవతెలంగాణ-నాగారం

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో డీ.కొత్తపల్లి, పసునూర్ గ్రామాల్లో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు బయ్యా జయమ్మ,ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్,పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, సంపేట కాశయ్య,నాయకులు భయ్యా లింగయ్య, వేముల గణేష్, శ్రీను, గంగయ్య ప్రగతిశీల మహిళా సంఘం నాయకులుస్వర్ణ సుజాత,అనూష, వెంకటమ్మ మల్లమ్మ పాల్గొన్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన పల్లెలు

- భక్తులతో పోటెత్తిన శివాలయాలు
- త్రికూటేశ్వరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శివాలయాలల్లో భక్తుల శివ నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా పురోహితులు గణపతి పూజ, మృత్యుంజ హోమం, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామములోని శ్రీ త్రికుటేశ్వర అలయములో, అనంతారములోని శంబులింగేశ్వర అలయములో, లింగాల గ్రామంలోని పార్వతి రామలింగేశ్వర అలయంలో, మండల కేంద్రములోని స్వయం శంబులింగేశ్వర అలయములో భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. నాగులపహాడ్ గ్రామములో జాతర సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ, కోలాటం పోటీలను ప్రారంభించగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా నేడు అన్నదానం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు నారాయణకృష్ణారెడ్డి, ఏపూరి నగేష్ పాల్గొన్నారు.

మోతె: మహాశివరాత్రి పురస్కరించుకొని మండల పరిధిలోని కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయంలో రాఘవపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో, సిరికొండ గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అన్నదానాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశశ్రీకాంత్‌రెడ్డి,జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు,మాజీ సర్పంచి దూషర్ల సోమయ్య,గౌడ సంఘం మండల అధ్యక్షులు బట్టిపెల్లి నాగమల్లయ్య, భూక్యా రవి, జలగం తిరుపతయ్య,దుశ్చర్ల ప్రకాశం, పొదిలి రవి, జలగం తిరుపతయ్య, బట్టిపెల్లి మధుసూదన్,



మోతెలో..



పెన్‌పహాడ్

బొడ్డుసైదులు, దుశర్ల శ్రీరాములు, పురోహితులు హరిప్రసాద్, శివ పాల్గొన్నారు.

చివ్వెంల : మండలకేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జ్ఞాన లింగేశ్వర కుటుంబసమేత శివాలయంలో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు, ధరావత్ వీరన్ననాయక్,డీసీసీ సెక్రెటరీ వెన్నెమధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి: పరమశివుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా,సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.మండల కేంద్రంలోని శివాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, గ్రామప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావులు మెయిన్ రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనుల ఏర్పాటు గురించి ఎమ్మెల్యేతో ముచ్చటించారు.వ్యాపారస్తులకు ఇబ్బందుల్లేకుండా పనులు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండంరామ్మూర్తి, అజయ్‌కుమార్, పులిపంపుల సైదులుగౌడ్, కొండరాజు,అనిల్,రాంబాబు యాదవ్, గంగరాజుయాదవ్,వీరబోయిన శ్రీశైలం యాదవ్,ఓరుగంటి శ్రీనివాస్,తల్లాడ కేదారి,పాలవరపు సంతోష్,బండారు దయాకర్,సామా వెంకన్న, హేమ్లా నాయక్, ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, శేషుశర్మ, ఎర్ర హరికృష్ణ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మండల పరిధిలోని వెంపటి గ్రామంతో పాటు మండల కేంద్రంలో ఉన్న లింగస్వామి దేవస్థానం శ్రీ స్వయంభు మహాదేవర లింగస్వామి దేవాలయాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయనిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంకినేని రవీందర్‌రావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి,పెద్దబోయిన అజయ్‌కుమార్, ఓరుగంటి శ్రీను, కొండరాజు, తల్లాడ కేదారి, ఉప్పుల రాంబాబు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో, గ్రామాలలోశివరాత్రి సందర్భంగా భక్తులు ఆలయాలకు పోటెత్తి శంభో శివ శంభో అంటూ శివనామ స్మరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో శివరాత్రి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. తిరుమలగిరి మండలంలోని జలాలపురం గ్రామంలోని గుండ్ల



బండతండా సమీపాన వెలసిన కాకతీయుల కాలం నాటి శ్రీశ్రీ రాలింగస్వామి , శ్రీ శ్రీ స్వయంభు మహాదేవరాలింగ స్వామి దేవాలయాలలో శివరాత్రి వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్‌తో పాటు పూజారులు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ పాలకవర్గ సభ్యులతో పాటు, కాంగ్రెస్ మండలకమిటీ అధ్యక్షులు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీలాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరిజనార్ధన్, దాచేపల్లి వెంకన్న, కందుకూరి లక్ష్మయ్య, రాముగౌడ్, వీరేష్ దాచేపల్లి వీరశేఖరయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రజలు ఆధ్యాత్మిక భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు అన్నారు.మండలకేంద్రంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవిలమల్లుయాదవ్, ఎంపీటీసీ మార్త అనితకృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి ,చామ కూరి శ్రీనివాస్,వల్లపు రమేష్, ఆలయఅర్చకులు ప్రసాద్‌శర్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు ఎదురుచూపులు

- బీఆర్ఎస్ నాయకులు ఖాళీ అయ్యేనా ?
- గ్రామ శాఖల అభిప్రాయం మేరకే చేర్చుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్



కాంగ్రెస్‌లో చేరికలు షురు కావడంతో 'మింగు అంటే కప్పకు కోపం.. వదులేయి అంటే పాముకు కోపం' లాగా మారింది. రానున్న ఎంపీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్‌గెలుపు సాధించడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా తుంగతుర్తి శాసనసభ సభ్యులు మండల సామేలు,బీఆర్ఎస్,బీజేపీలను బలహీన పరిచేందుకు ఆ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి గత ఉద్యమ కాలం నాటి మిత్ర నాయకులతో పాటు మరి కొంతమందిని చేర్చుకునే ఆలోచనలో ఉన్నారు.వీరితో పాటు ఇతర పార్టీ నాయకులను కార్యకర్తలను కూడా చేర్చుకొని భువనగిరి పార్లమెంట్ సభ్యున్ని కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో కల్పించాలనేదే ముఖ్య ఉద్దేశం.నియోజకవర్గంలో స్థాయిలో 15 ఏండ్లుగా కాంగ్రెస్ అధికారం కోల్పోయిన మొక్కవోని దీక్షతో కష్టనష్టాలకు ఓర్చి శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, నష్టాన్ని భరించి కాంగ్రెస్ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేశారు.అధికారంలోకొచ్చి100 రోజులు కాకముందే చేరికలతో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు నాయకులు, కార్యకర్తలు ఆందోళనలో ఆసంతృప్తి చెందుతున్నారు.ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి మండల స్థాయి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బంది గురి చేస్తూ ఇసుక అక్రమ వ్యాపారం, కాంట్రాక్టర్ పనిచేసే ఆర్థికంగా, రాజకీయంగా బలపడి ఉన్నారు.ఇటీవలే అధికారం కోల్పోయిన వెంటనే పార్టీ మారాలనే ఆశావాదులకు అధికార కాంగ్రెస్‌లో చేరడానికి అవకాశం ఇస్తే, మళ్లీ బీఆర్ఎస్ నాయకులదే పెత్తనం కొనసాగుతదని, అన్ని రంగాలలోనూ వాళ్లే ముందుంటారని పార్టీకోసం పని చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు తగ్గుతుందనే అభిప్రాయం నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తుంది.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరినవారే కొన్ని గ్రామాలలో బేదాభిప్రాయంగా వ్యవహరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. మళ్లీ నూతనంగా కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీ నాయకులను కాంగ్రెస్ గ్రామ శాఖల అభిప్రాయాల మేరకు మాత్రమే చేర్చుకోవాలని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గతంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నామరూపాలు లేకుండా చేయడం కోసం అనేక ఇబ్బందులు పెట్టారనేది వారి అభిప్రాయం. ఇతర పార్టీలో ఉండి ఇబ్బందులుపెట్టిన నాయకులను చేర్చుకుంటే మళ్లీ కాంగ్రెస్‌లో వర్గాలు ఏర్పడి పార్టీ బలహీనమయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వక్ఫ్ బోర్డు చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మెన్ అస్మతుల్లా హుస్సేన్‌ని భువనగిరి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు స్థానిక వివేరా హెూటల్ వద్ద శుక్రవారం స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లింల హక్కుల కోసం పోరాడాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవిసె చిస్తీ, ఎండి మాజార్, సయ్యద్ రషీద్,హుస్సేన్, ఎండి సలావుద్దీన్, ఎండి అత్తర్, ఎండి ఆబిద్ అలీ, ఎండి ఏజాజ్, ఎండి ఇంతియాజ్, ఎండి లైక్ అహ్మద్, ఎండి సమీర్ ఎండి అజహర్, ఎండి జలీల్, ఎండి ఇస్తియాక్ పాల్గొన్నారు.

టెన్త్ హాల్‌టికెట్లు ఇవ్వకపోతే ఫిర్యాదు చేయండి : డీఈఓ

నవతెలంగాణ-రాజపేట

10వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాజమాన్యం సాకులు చెప్పి సతాయిస్తే తనకు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని వెంటనే చర్యలు తీసుకుంటానని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రాజపేట విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ పరీక్ష హాల్ టికెట్లు ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. మాంటిసోరి స్కూల్ యాజమాన్యంపై, ప్రధానోపాధ్యాయులపై పలు ఫిర్యాదులు వచ్చాయని పూర్తి నివేదికలను ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

మహిళల హక్కుల సాధనకు పోరాడుదాం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపు
- జిల్లా వ్యాప్తంగా మహిళాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్‌లో..

మహిళల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదామని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మండల ఆఫీస్ బెరర్స్ సమావేశం నిర్వహించగా.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వ్యవసాయ కూలీ, సంఘం సీనియర్ నాయకురాలు చిదుగుల్ల యాదమ్మ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కొండమడుగు నర్సింహ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు



సంస్థాన్ నారాయణపురంలో..

విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురైౖ వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు, హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని నర్సింహ్మ తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయలాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నగ్నంగా ఎందుకు తిరగడం లేదని వ్యాఖ్యానించి స్వేచ్ఛ అనే పదానికి వక్ర భాష్యం చెప్పారు హర్యానా సీఎం ఖట్టర్, మహిళా స్వేచ్ఛ వినాశనానికి పునాది అంటూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు ఈ విధంగా ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు.

స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బీజెపి పాలనలో ఒక 2023 సంవత్సరంలో నాలుగు లక్షల 45 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని నర్సింహ్మ పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగ ఇంకా ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య మామిడి స్వరూప, మండల సహాయ కార్యదర్శిలు రాపోతు పద్మ ,యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులకు వ్యతిరేకంగా ర్యాలీ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెల్టు షాపులను నివారించే వరకు విశ్రమించవద్దని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు ప్లేకార్డులు ధరించి బెల్టు షాపులను నివారిస్తామని నినాదించారు. అదేవిధంగా ప్రతిజ్ఞ వెండి రాజు మాట్లాడారుచేశారు. బెల్టు షాపులను నివారిద్దాము



చౌటుప్పల్..

కుటుంబాలను కాపాడుకుందాం అని పెద్ద ఎత్తున నినాదం చేశారు. బెల్టు షాపుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చైర్మన్ రాజు మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో మునుగోడు గడ్డపై నివారిస్తూ పుణితం అవుతుందన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదన్నారు. ఆర్థిక స్వాలంబనతో మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లాలని తెలిపారు. ఇది మహిళల విజయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి, డాక్టర్ యశోద, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, తహసిల్దార్ హరికృష్ణ, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కాసర్ల మంజుల, కామిశెట్టి శైలజ, సంద గళ్ళ విజయ, బత్తుల రాజ్యలక్ష్మి ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, బెల్ట్ షాపులవివిధ రంగాల అధికారులు కవిత, శోభారాణి, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం

మహిళా శ్రమశక్తిని గౌరవించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులరాలు దోనూరు నిర్మల అన్నారు.మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని అల్లం దేవి చెరువు ఐద్వా గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ గుండు జయమ్మను సన్మానించారు. ఈ సందర్భంగా దోనూరు నిర్మల మాట్లాడుతూ అంతర్జాతీయంగా మహిళల సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకురాలు క్లారాజెట్‌కిన్ ఈ మహా నాయకురాలు 1857లో జర్మనీలో జోసెఫ్ ఇన్ ఐస్నర్ పెద్ద



భువనగిరి రూరల్..

కూతురుగా జన్మించారన్నారు. అనేక కమ్యూనిస్టు ఉద్యమాలలో పనిచేసి నిరంతరం మహిళల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించారన్నారు. 1921 లో రెండ వ అంతర్జాతీయ సమావేశం జరిగిందన్నారు. మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు మహిళ సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్8కి మార్చారన్నారు. అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరు పుకుంటున్నారన్నారు. ఈరోజు పాలకులు మహిళల శ్రమ సంస్కృతిని గౌరవించకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ జరుపుకుంటూ చీరలు సారులతో సంబరాలు చేస్తున్నారన్నారు. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత లేదన్నారు.పురుషులతో సమానమైన వేతనము లేదు గౌరవం లేదు అందుకనే పాలకులు. మహిళల సమస్యలను పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలన్నారు.అప్పుడే నిజమైన మహిళా దినోత్సవం గా గుర్తింపుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షురాలు గంగాదేవి పుష్పమ్మ, కార్యదర్శి జెనిగల పద్మ,గుండు సుశీల, గుండు రామేశ్వరి, శరగోని యాదమ్మ, గుండు ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోచంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవరెడ్డి అధ్యక్షతన మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం మమత మాట్లాడారు. నేటి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు రానున్న కాలంలో మహిళలు ఇంకా ముందు అడుగు వేసి దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో పురుషులకు దీటుగా పనులు చేయాలని పురుషులతో సమానంగా అన్నిరంగాలలో ఉద్యోగాలు సాధించాలని మహిళలందరూ కలిసి కలిసికట్టుగా ఉండి మహిళాపై జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు ఎదుర్కోవాలిఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ ఉపాధ్యక్షులు శ్రీశైలం లింగస్వామి మహిళలు పోచంపల్లి టౌన్ అధ్యక్షులు మెరుగు శశికళ మరియు వారాల కృష్ణవేణి ఇందిరమ్మ వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో వారాల నిర్మల లక్ష్మి పాల్గొన్నారు.

భువనగిరిరూరల్:

భువనగిరి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి, మహిళలందరికీ శాలువాతో సన్మానం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల సత్తిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దశ దిశ నిర్దేశం చేసే స్థాయికి చేరాలని, విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడత శారదా ఆంజనేయులు యాదవ్ , తాజా మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, పాల సంగం చైర్మన్ గజ్జి గోపాల్, దొంకేన ప్రభాకర్ గౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్, జూపల్లి నర్సింహ, జిన్న నర్సింహ,దొంకేన అశోక్, మోర రాంరెడ్డి, నకిరేకంటి నర్సింహ, ఎండి బాబా, ఎండి షాబీర్, హరిబాబు, నకిరేకంటి బాలయ్య, తుమ్మల భిక్షపతి, బిచాల మైసయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

మహిళలు తమ హక్కుల సాధనే లక్ష్యంగా



ఆలేరుటౌన్..

ముందుకు సాగాలని ప్రగతి శిలా మహిళా సంఘం స్త్రీ సంఘటన, పిఒడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు, బుజ్జమ్మ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ,ఆలేరు పట్టణంలో శుక్రవారం ఆ సంఘం సమావేశం నిర్మల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలకు హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రభుత్వాల ఎన్ని మారిన మహిళలకు రక్షణ కరువైందన్నారు. లైంగిక, వరకట్న వేధింపులు, అత్యాచారాలను నిర్మూలించ లేకపో తున్నారన్నారు. హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిరజ, అంజిబాబు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డ్ భూములను కాపాడాలి

- భూములను సర్వే చేయ్యాలి
- కబ్జాదారులను చట్టపరంగా శిక్షించాలి
- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో వేలాది ఎకరాల వక్ఫ్‌బోర్డ్ భూమి అన్యక్రాంతం అవుతుందని, ఆ భూములను కాపాడవలసిన జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వహిస్తుందని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వక్ఫ్ భూముల పరిరక్షణకు పెద్ద ఎత్తున సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో వేలాది ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూమి అన్యాకాంతం అవుతుందని దీనిని కాపాడవలసిన జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డు అధికారులు సైతం లంచాలకు మరిగి కోట్లాది రూపాయలు విలువ కలిగిన పేద ప్రజల భూమిని కబ్జాదారులకు చేస్తున్నారని అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే స్పందించి జిల్లాలో ఉన్న వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించాలన్నారు. ఎక్కడ భూములు ఉన్నాయో వాటికి హద్దురాలు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూములను కబ్జాదారులకు అధికారులు దాసోహం అనకుండా ఈ భూములను పేద ముస్లింల సామూహిక అవసరాలకు ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు. చౌటుప్పల్, భువనగిరి పట్టణం లోని భూములు కబ్జాలు అవుతున్న అడ్డుకోలేని దద్దమ్మ వక్ఫ్ ఇన్స్పెక్టర్ హయూమ్ ఖాన్ ను వెంటనే విధుల నుండి తొలగించాలన్నారు. పూర్తిస్థాయి అధికారి నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ కో కన్వీనర్ షేక్ హమీద్ పాషా లు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ భూములు కబ్జాలు జరిగిన అధికారులకు ఎంత మొరపెట్టుకున్నప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి రెవిన్యూ పోలీసు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీనిపై ప్రత్యేక బాధ్యత కలిగినటువంటి వక్ఫ్ బోర్డ్ అధికారులు సైతం స్పందించడం లేదన్నారు. కబ్జాలు జరిగినట్లు వారికి సమాచారం ఇస్తే వచ్చి కబ్జాదారులతో మిలాఫత్ అయి లక్షలాది రూపాయలు లంచాలకు అలవాటు పడిపోయారని వారన్నారు. ఈ భూమిని కాపాడవలసిన ప్రధాన బాధ్యత కలిగినటువంటి తహసీల్దారులు తమకు ఏవి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. తద్వారా వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం సమాజ ఆస్తి కర్పూరం లా కరిగిపోతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సామూహిక నిరసన దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టుపల్లి రామచందర్ హాజరై మద్దతు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం. పిఎన్ఎం కళాకారులు ముత్యాలు, ప్రజా రక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ భూములను కాపాడడంలో జరిగే పోరాటాలకు తాము ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సామాజిక వర్గం ఆస్తులను కాపాడడంలో నిర్లక్ష్యం వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను విధుల నుండి తొలగించాలన్నారు. కబ్జాలు చేస్తున్న భూబకాసురులపై చర్య అయితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టరేట్ ముందు ముస్లిం దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వంట వార్పు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే లతీఫ్, ఎండి గౌస్, ఎండి పాషా, ఎండి యూసుఫ్, ఎండి మజార్, ఎండి అజ్మత్ పాషా, ఎండి మథిన్, ఎండి మక్బూల్, షేక్ ఉమర్, ఎండి ఇబ్రహీం, ఎండి అహ్మద్ ఎండి జలాల్ అబ్దుల్ రెహమాన్ బండారు నరసింహ, దయ్యాల నరసింహ, లావుడియా రాజు, వనం రాజు, చెన్నా రాజేష్, ఎండి రషీద్, రహీం ఖాన్, ఇమామ్ పాషా పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు

నవతెలంగాణ-బీబీనగర్



బాలుడు తప్పిపోయిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని పడమటి సోమవారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు పది సంవత్సరాల వయసుగల బాలుడు మూగవాడు గ్రామంలో దిక్కుతోచని స్థితిలో తిరుగుతూ ఉంటే స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు బాలుడిని వివరాలు అడిగినందుకు ప్రయత్నించగా నోటి మాటలు రాకపోవడం, చెవులు సరిగా వినపడకపోవడం లాగా ఉన్నాయని గమనించారు. దీంతో జిల్లా బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరచగా తాత్కాలిక సంరక్షణ కోసం చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌లో చేర్పించాలని ఆదేశించడం జరిగింది. బాలుడిని ఎవరైనా గుర్తించినట్లయితే బీబీనగర్ పోలీస్ స్టేషన్ సంప్రదించాల్సిందిగా ఎస్ఐ రమేష్ తెలిపారు.



బీఆర్ఎస్‌తో పొత్తు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు

నవతెలంగాణ-భువనగిరిరూరల్


బహుజన్ సమాజ్ పార్టీ, భారత రాష్ట్రసమితి పొత్తులపై తీసుకున్న నిర్ణయాన్ని స్వాగత్తిస్తున్నామని బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లాకమిటీ సమావేశంలో మాట్లాడుతూ బహుజన్ సమాజ్‌పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోదరి మాయావతి తీసుకున్న నిర్ణయంపై హర్షవ్యక్తంచేస్తూ తెలంగాణరాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలోని బిఆరెస్ పార్టీ, సెక్యులర్ భావాలతో, భావసారూప్యత కలిగి,ప్రాంతీయ పార్టీగా ఉన్నందున బిఆరెస్ పార్టీతో, కేంద్ర, రాష్ట్ర కమిటీల నిర్ణయాన్ని జిల్లాకమిటీ ఆమోదిస్తూ జిల్లాలోని అన్ని మండలాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో కలిసిపని చేయుటకు కృషిచేస్తున్నామని, కొన్ని మనువాద పార్టీలకు రెండు పార్టీల పొత్తుపై ఆందోళన చెందుతూ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అవాకులు, చవకులు పేలుతున్నారని,కేంద్రంలో కాంగ్రెస్, బిజెపి కూటమికి ధీటుగా పార్లమెంట్ ఎన్నికల్లో సమాధానం ఇవ్వబోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ,భారత రాష్ట్రసమితి కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా సీట్లు గెలిచేందుకు కార్యకర్తలుకృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లారైతు విభాగం బట్టు రామచంద్రయ్య, జిల్లాఉపాధ్యక్షులు బాసాని మహేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి గడ్డం వీరస్వామి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్ము ప్రకాష్, భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు బర్రె నగేష్, సోషల్ మీడియా సాయిలు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయాలలో భక్తులు శివ నామ స్మరణతో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉపవాస దీక్షలు చేపట్టారు పలు దేవాలయాలను విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేశారు.భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో, అయ్యప్ప స్వామి ఆలయం, హనుమాన్ వాడలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, యాదగిరిగుట్టలోని రామలింగేశ్వర స్వామి, ఆలేరు మండలం కొలనుపాకలోని సోమేశ్వర ఆలయంలో, వివిధ మండలాల్లో ఉన్న శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు దేవాలయాల్లో శివపార్వతుల కళ్యాణాలు నిర్వహించారు. భక్తులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేశారు. పలు దేవాలయాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



రాజాపేటలో..

రాజాపేట:

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు విశేష పూజలను నిర్వహించారు. మహాశివరాత్రి, శని త్రయోదశి పురస్కరించుకొని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలను జరిపారు. చేర్యాలకు చెందిన దుద్దెల రమేష్ ఆలయానికి లింగం బహుకరణ చేయగా, రాజపేట తాజా



భువనగిరిలో..

మాజీ సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం పల్లకిని బహుకరించారు. దాతలు బస్వ శ్రీకాంత్ లావణ్య, శ్రీరాముల మల్లేశం నర్సమ్మ, బాల్ద శ్రీకాంత్ స్వర్ణలత, మంచాల శ్రీనివాసులు వరలక్ష్మి, ఆడెపు రాజు బాలమణి, కుసుమ పోచయ్య రజిత, వేముల సురేష్ రమ పుణ్య దంపతులు మరికొందరు శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు తమ వంతుగా ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్రు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య, పెద్ది సంతోష్ కుమార్, బుడుమ సత్య నారాయణ, ఇమ్మడి నర్సిములు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, బెజగం శ్రీనివాసులు ,ఉప్పల రమేష్, మహిళలు పాల్గొన్నారు.

అలాగే సింగారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం, చల్లూరు శివ శంకర పార్వతీ దేవాలయంలలో స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుర్రారం లోని బసవేశ్వర ఆలయం, బూరుగుపల్లి లోని ఆలయం రాజపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలలో, రఘునాథపురం లోని రామస్వామి గుట్ట పైన, బేగంపేటలోని శివాలయం ఇతర గ్రామాలలో ఆలయాల్లో పూజలు జరిగాయి.

యాదగిరిగుట్టరూరల్:

మహా శివరాత్రి సందర్భంగా యాదగిరిగిగుట్ట మండలం సైదాపురం శుక్రవారం, సొంత గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామిని బీర్ల అనిత ఐలయ్య, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని, అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వీరభద్ర స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుంబాల సురేఖ వెంకట్ రెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, సుబ్బురి ప్రశాంత్, కౌన్సిలర్ ముకర్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

ఆలేరు పట్టణంలోని శివాలయం, శ్రీ చాముండేశ్వరాలయంలో స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కొలనుపాక శ్రీ సోమేశ్వరాలయం, తూర్పు గూడెం, గొలనుకొండ, శివాలయాలు, శర్బనాపురం ఉమామహేశ్వర ఆలయాల్లో దర్శించుకున్నారు. కొలనుపాకలో సోమేశ్వరాలయం దర్శించుకునేందుకు హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి



యాదగిరిగుట్ట రూరల్..

భక్తులు దర్శించుకున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు శివాలయం, కొమురవెల్లి మల్లన్న, వేములవాడ రాజన్నలను నుండి భక్తులు దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి:

పురపాలక కేంద్రంలో మండల పరిధిలో మహాశివరాత్రి పురస్కరించుకొనిశివాలయాలలో శు



బీబీనగర్..

క్రవారం ప్రత్యేక పూజలు మహిళలు దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో నల్ల వీరభద్ర స్వామి బుగ్గ రామన్న దేవాలయంలో శివపార్వతులకళ్యాణాన్ని ఘనంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు సాయంత్రం అన్ని దేవాలయాల్లో భక్తులు సందడిగా నెలకొన్నాయి దేవాలయ కమిటీ వారు వసతులు ఏర్పాటు చేయడం జరిగింది చైర్మన్లు ధర్మకర్త మండలి సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్:

మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో గల అక్కన్న మాదన్న దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి శివలింగానికి అభిషేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించినారు. సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి శేఖర్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు మల్లగారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, దండం ప్రభాకర్, మన్నే బాల్ రాజ్, సంకురి నాగరాజు, చీరా ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట:

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రధాన శివాలయాలని శివ నామస్మరణతో మార్మోగాయి. మండల కేంద్రంలోని సదాశివాలయం, పురాణ మఠం శివాలయంలో భక్తులు పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. మండలంలోని బాచుప్పల గ్రామంలో కాకతీయుల కాలం నాటి శివాలయంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. వెల్లంకి, సిరిపురం, మునిపంపుల, కక్కిరేణి గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండలంలోని నిదానపల్లి గ్రామంలోని మల్లన్న గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రావణ నక్షత్ర యుక్త కుంభ లగ్న శుభముహూర్తాన ధనలక్ష్మి యమ్ నర్సింహా దంపతులు సహకారంతో యంత్రస్థాపన, మహానంది విగ్రహ ప్రతిష్ట, ధృష్ట



కుంభము అష్టదిక్పాల బలిహార కార్యక్రమంతో పాటు శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు పున్న రమేష్, నల్ల వెంకటరెడ్డి, భక్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | మార్చి 09 , 2024 | www.navatelangana.com

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సతీష్ గౌడ్

నవతెలంగాణ-దేవరకొండ

యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి సతీష్ గౌడ్ కు శుక్రవారం ఎమ్మెల్యే బాలు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానికి సహకరించిన దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నలగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ , దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు నాయక్, ఎరుకల అశోక్ గౌడ్, సుజిత్ యాదవ్, సాయి సుబ్బు, పబ్బు వెంకటేష్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



మొక్కల సంరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ ఎస్. వెంకటరావు అన్నారు. శుక్రవారం వాటరింగ్‌డేను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో మొక్కలకు నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున మొక్కలకు ప్రతిరోజూ నీటిని అందించి సంరక్షించాలని సూచించారు. అధికారులతో పాటు సమాజం కూడా భాద్యత తీసుకోవాలన్నారు. అప్పుడే ప్రతి మొక్క బతుకుద్దని తెలిపారు. పట్టణాలలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించి వారంలో ఒక్కరోజైన ప్రతి మొక్కకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సూచాంచారు.

జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- పలు పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి నల్గొండ జిల్లాలో వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో 44.76 కోట్ల రూపాయల వ్యయంతో నకిరేకల్ - వజీరాబాద్ రోడ్డు నుండి చిరుమర్తి, వయా మామిడాల, గోదారిగూడెం, ఎల్లమ్మ గూడెం వరకు రోడ్డు వెడల్పు, పటిష్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మామిడాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి వారిని మంత్రి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఇండ్లూరు గ్రామంలో 26 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పానగల్- నకిరేకల్ , చందనపల్లి గ్రామం నుండి ఇండ్లూరు వరకు వయా పజ్జూరు, వెంకటాద్రిపాలెం 11 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో, నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా నుండి గుండ్లపల్లి క్రాస్ రోడ్డు మీదుగా కనగల్ మండలం కురంపల్లి వయా నర్సింగ్ బట్ల,

ఒగట్టు, కురంపల్లి వరకు 50 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు వెడల్పు, పటిష్టీకరణ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా కనగల్లు మండలం పగిడిమర్రి గ్రామంలో నల్గొండ- దేవరకొండ రోడ్డు నుండి కురంపల్లి వరకు వయా దోరపల్లి,, పగిడిమర్రి,షాపుదుల్లాపూర్, రేగట్టె, కురంపల్లి గ్రామం వరకు 27.80 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు వెడల్పు, పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండల కేంద్రంలో నల్గొండ జిల్లాలో మహబూబ్నగర్- నల్గొండ రోడ్డుపై పిరియాడికల్ రెన్యువల్స్ పనుల నిర్మాణం కోసం 10 కోట్ల వ్యయంతో పనులకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారి రాజేశ్వర్ రెడ్డి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నిడమనూరు



ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి మండలంలోని ఆయకట్టు నాన్ ఆయకట్టు ప్రాంతాలలో వర్షాలు లేక బోర్లు బావుల కింద రైతులు సాగు చేస్తున్న వరి పొలాల ను సందర్శించి అనంతరం వారు మాట్లాడారు. వరి పొలాలు పొట్ట దశలో కంకి దశలో ఉన్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేయకపోవడం వల్ల వాగులు వంకలు బోర్లు బావులు పూర్తిగా అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు తెలిపారు. రైతులు ఇప్పటికే ఎకరాకు పాతిక వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయారని కళ్ళముందే నీరు లేక పరిపొలాలు ఎండిపోతుంటే ఆవేదన చెందుతున్నారని గత్యంతరం లేక పశువులను మేపుతున్నారని వారు తెలిపారు. బోర్లు పూర్తిగా అడుగంటిపోయాయని మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని వాగులలో నీరు లేక మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి వాగులు చెరువులు నింపాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి మంచినీటి కొరత నుండి అరికట్టి ప్రజలను కాపాడాలని వారి సందర్భంగా కోరారు. బోర్లు ఎండిపోయి బత్తాయి నిమ్మ పండ్ల తోట రైతులు తోటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం కరువు నివారణ చర్యలకు వ్యవసాయ ఉన్నతాధికారులతో కరువు పర్యటనలు సర్వేలు నిర్వహించి ఎండిపోయిన పంట పొలాలను రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్ మలికంటి చంద్రశేఖర్ కుంచెం శేఖర్ కోదండ చరణ్ రాజు తోటపల్లి బాల నారాయణ వింజమూరు పుల్లయ్య వింజమూరు శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కార్యకర్తలకు ప్రాధాన్యత : రఘువీర్

నవతెలంగాణ-గుడిపల్లి



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలకు అందేలా పార్టీ కార్యకర్తలు చూడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని భీమన పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి జయంత్ రెడ్డిని ఎంపిక చేసి, నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు.నియామక పత్రం అందుకున్న జయంత్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు,తోటి కార్యకర్తలకు ధన్యవాదాలు అన్నారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పార్టీలో అందరి సహకారం,సమన్వయంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపె లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ ఇంచార్జి కొర్ర రాంసింగ్ నాయక్,జిల్లా అధ్యక్షుడు రాజ రమేష్,నియోజవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర బాలకృష్ణ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి

- ట్యాంకర్ల ద్వారా కృష్ణ నీరు అందిస్తా
- గొర్రెల స్కీమ్ లో అంతా అవినీతి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



రెండు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తానని రాష్ట్ర రోడ్డు భవనములు, సినిమా పోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ మండలంలోని గుండ్లపల్లి-కురంపల్లి రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పానగల్ రిజర్వాయర్ నుండి ట్యాంకర్ల ద్వారా కృష్ణా జలాలను అందిస్తానని తెలిపారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం మూడు లక్షల కోట్లు కాళేశ్వర ప్రాజెక్టుకు ఖర్చుపెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.3 వేల కోట్లు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు ఖర్చు చేస్తే ఆ ప్రాజెక్టు ఎన్నడో పూర్తి జరిగేదని అన్నారు. కెసిఆర్ ఇప్పుడు రైతుల కడుపులు ఎండబెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్సిడీ గొర్రెల పథకంలో అంత అవినీతి జరిగిందని ఈ పథకం ద్వారా ఎమ్మెల్యేలు అధికారులు లాభపడ్డారని పేర్కొన్నారు. ఈ పథకంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదిలి పెట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ సహదేవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుక్కని తప్పించే క్రమంలో ఆటో బోల్తా

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

కుక్కను తప్పించే క్రబంలో ఆటో బోల్తా పడి నలుగురు గాయాలైన సంఘటన శుక్రవారం అడవిదే వులపల్లిలో జరిగింది. వివరాల్లోకెళ్తే అడవిదేవులపల్లి మండల పరిధిలోని కృష్ణా నది తీరాన ఉన్న దేవాలయాలను శివరాత్రి సందర్భంగా దర్శనానికి వచ్చిన త్రిపురారం మండలం పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన సపవత్ బాలు నాయక్ భార్య సాలి, ధనవత్ శ్రీను, పానుగోతు లాలీ తో కలిసి అడవిదేవులపల్లి కృష్ణ నది తీరని ఉన్న సతరసాల దేవాలయం స్వామి వారిని దర్శించుకొని తిరిగి స్వగ్రామ కి వెళుండండగా మండల కేంద్రంలో ని శివారులో ఇండియన్ పెట్రోలు బ్యాంకు వద్ద ఆటోను కుక్కని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. సభావత్ బాలు భార్య సాలి తీవ్ర గాయాలవగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతిలను పోలీసులు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నడు తెలిపారు.

2029లో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామనడం హాస్యాస్పదం



- మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలోని అవని లో సగభాగంగా ఉన్న మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇస్తానని ఆశలు కల్పిస్తూ 2029లో రిజర్వేషన్లు అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి లు విమర్శించారు.శుక్రవారం స్థానిక జూనియర్ కాలేజీలోని బాలాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శ్రామిక మహిళల సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు.మహిళలకు చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకునే వారికి కనీసం వ్యక్తిగత లోనులైన కూడా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు మాత్రం వేల కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చి అప్పులు ఎగ్గొట్టే వారికి మాత్రమే సహకరిస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా మహిళా సాధికారత ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలంటే మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకొని వాళ్ళ కుటుంబ సమస్యలను పరిష్కరించాలని కోరారు.మహిళల సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు.అనంతరం శ్రామిక మహిళా అధ్యక్షురాలు యాకలక్ష్మి, బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధా కృష్ణారెడ్డి,ప్రమోద,రాజీ, నాగవేని, సుమలత, మునిబి, చంద్ర, శిఫా, రిజ్వానాలకు చైర్మెన్ చేతుల మీదుగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యూటీ పార్లర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మన్నెం పద్మావతిరెడ్డి, ఉమా, రోజా పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా ఉద్యోగ సిబ్బంది ని హెల్త్ అసిస్టెంట్లు మోలుగురి భాస్కర్,ఎర్ర వెంకట నారాయణ లు ఘనంగా సన్మానించారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న మహిళా పేషంట్ ను కూడా వారు సన్మానించారు.కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు.

హెచ్‌పీవీ టీకాతో సర్వేకల్ క్యాన్సర్‌కు చెక్

- కామినేని వైద్య విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శృతి మహంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహిళల్లో గర్భ కోశ సమస్యలతో సర్వేకల్ క్యాన్సర్ నివారించేందుకు హెచ్‌పీవీ టీకాతో క్యాన్సర్‌కు చెక్ పెట్టవచ్చని కామినేని వైద్య విద్య కళాశాల ప్రిన్సిపాల్.డాక్టర్ శృతి మహంతి పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కామినేని విద్య వైద్య కళాశాల ఆధ్వర్యం లో శుక్రవారం మండల కేంద్రంలో విద్యార్థులచే భారీ ప్రదర్శన క్యాన్సర్ నివారణ మార్గాలు తెలుపుతున్న ప్లే కార్డ్స్ తో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల పరిధిలోని చిన్ననారాయణపురం బాలికల గురుకులకళాశాలలో ,సర్వేకల్ క్యాన్సర్ ఎందుకు వస్తుందనే విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని కారణాల వలన కొంతమంది స్త్రీలలో సర్వేకల్ క్యాన్సర్ వస్తుందని కచ్చితంగా చెప్పవచ్చన్నారు.

సర్వేకల్ క్యాన్సర్ పై విద్యార్థుల లఘు నాటిక ప్రదర్శన

సర్వేకల్ క్యాన్సర్ కు కారణాలు, నివారణ మార్గాలు పై అవగాహన కల్పిస్తూ కామినేని వైద్య విద్యా కళాశాల విద్యార్థులు లఘు నాటిక ప్రదర్శన నిర్వహించారు. నిర్ధారణ పరీక్షలు చేయడం, క్యాన్సర్ గుర్తించడం పూర్తిస్థాయిలో నివారణ పొందడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, కళాశాల గైనకాలజి హెచ్వోడి డాక్టర్ సునీత సుధీర్, ఎస్‌పిఎ హెచ్‌ఒడి డాక్టర్ మారుతి శర్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు పిఆర్‌ఓ కిరణ్ పాల్గొన్నారు.

300 మందికి హెచ్‌పీవీ టీకా

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కామినేని వైద్య విద్య కళాశాలలో 300 మంది మహిళలకు హెచ్‌పీవీ టీకా వేయించుకున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లూథర్ పేర్కొన్నారు.

పెన్సిల్ మొనపై శివలింగం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెన్సిల్ మొనపై 11 మిల్లీమీటర్ల ఎత్తు గల శివలింగాన్ని చెక్కడం జరిగింది.గతంలో పెన్సిల్ మొనపై బతుకమ్మను, జాతీయజెండాను చెక్కుతూ పలువులను అబ్బురపరిచాడు. అన్నారిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఉన్నం సత్యనారాయణ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరికొండ, మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 60 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి గురువారం పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు మృతి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు మృతి చెందినట్లు ఎస్సై రామ్మూర్తి శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... గుర్రంపూడ్ మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన రాసిక మనికంట (16) గురువారం నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలోని తన బందువుల ఇంటికి వెళ్లి తిరిగి కొండమల్లేపల్లికి వస్తున్నాడు. మార్గమధ్యలో గల కొత్త బావి గ్రామ సమీప వద్దకు రాగానే రోడ్డు పక్కన ఉన్న బండరాయికి బైకు బలంగా ఢీకొనడంతో మణికంఠ తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే హైదరాబాద్ తరలించి ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా శుక్రవారం మృతి చెందాడు. బాలుడు తల్లి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణలో నడుస్తున్న ప్రజాపాలన

- 5 లక్షల ఓట్ల మెజారిటీ తో రఘువీర్ రెడ్డి గెలుపు
- శివపార్వతుల విగ్రహావిష్కరణలో మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ పాలనను సాగనంపి ప్రగతిభవన్ గోడలనుబద్దలుకొట్టి ప్రజాపాలన కొనసాగిస్తున్నామని ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామన్నారు. నల్లగొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డిని ఏఐసీసీ ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేయడంతోపాటు 5లక్షల మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపేందుకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. శివరాత్రి రోజునే రఘువీర్‌రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆ శివుడే ఆజ్ఞాపించాడని, గెలుపు తథ్యమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు తడకమళ్ల క్రాస్ రోడ్డు వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. ఆయన వెంట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్‌రెడ్డి, బెజ్జం సాయి తదితరులు ఉన్నారు.

అవినీతి లేని సమాజంతో ప్రగతి సాధ్యం

- ఉమ్మడి రాష్ట్రాల మాజీ సమాచార చీఫ్ కమిషనర్ వర్ర వెంకటేశ్వర్లు


నవతెలంగాణ-కోదాడరూరల్



అవినీతి లేని సమాజంతో ప్రగతి సాధ్యమవుతుంది అని ఉమ్మడి రాష్ట్రాల మాజీ సమాచార చీఫ్ కమిషనర్ డాక్టర్ వర్ర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెస్ కాలేజీలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహనా సదస్సు, భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలందరూ అవగాహన పొందినప్పుడు అవినీతి రహిత పాలన అందుతుందన్నారు. అవినీతి లేని సమాజంతో ప్రగతి సాధ్యమ వుతుందని అన్నారు, సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రతి పౌరుడికి ప్రభుత్వంలో జరుగుతున్న ప్రతి పని విషయంలో సమాచారం పొందే అధికారం ఉన్నదని తెలిపారు.సమాచార హక్కు చట్టం అమల్లో అవినీతి అక్రమాలు లేకుండా పారదర్శకమైన పాలన జాబిదారితనం వలన ప్రగతి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యాగ్రమాద కృష్ణారెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూరి శివ,నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి ఏసుపాదం తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడ మహిళ సుష్మాకు అంతర్జాతీయ గుర్తింపు

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ మహిళ సుష్మాకు అంతర్జాతీయ క్యాతి లభించింది.వైజాగ్‌లో పుట్టి పెరిగి కోదాడ దగ్గర్లోని వెంకట్రామపురం అనే గ్రామంలోని మెట్టినింటికి వచ్చింది సుష్మా కల్లెంపూడి. గ్రామాల్లో, పట్టణాలలో మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్తితి గమనించిన సుష్మా ఎదో ఒకటి చేయాలన్న తాపత్రయంతో తన భర్తతో కలిసి మొబైల్ షీ టాయిలెట్ డిజైన్ చేసి ప్రభుత్వ పెద్దలు, అధికారులకు ప్రాజెక్ట్ వివరాలు అందించింది. లక్షల రుపాయలు పెట్టి కడుతున్న మరుగుదొడ్లు సరైన మెయింటనెన్స్ లేక వినియోగించలేక పోవడంతో మొబైల్ షీ టాయిలెట్ల అవసరాన్ని స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ కోసం సుష్మా వివరిస్తూ దీనితో మహిళలు షాపింగ్‌కార్ట్ కూడా ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందవచ్చని తెలిపారు. మహిళ డ్రైవర్లకు మున్సిపాలిటీలో ఉద్యోగాలు కూడా కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వానికి వివరిస్తూ సుమారు 10 లక్షల ఖర్చుతో సొంతంగా రిసేర్చ్ చేసి యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ ఇంగ్లాండ్, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో మూత్రం నుండి విద్యుత్ ఉత్పత్తి మీద కూడా ఆలోచనలు చేశారు. దేశంలోనే ప్రప్రథమంగా ఫైలట్ ప్రాజెక్ట్ కిందా కోదాడలో సుమారు రూ.5 లక్షల విలువైన మొబైల్ షీ టాయిలెట్ వినియోగం లోకి తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వలు జాతీయ పత్రికలతో పాటు కెన్యా, ఘనా, నైజీరియా, ఉగండా, కెనడా, అమెరికా దేశాల్లోని పలు సంఘాలు సుష్మా ప్రతిభను అభినందించాయి. మొబైల్ షీ టాయిలెట్‌తో పాటు మినీ లైబ్రరీలు, డిగ్నిటి ఆఫ్ లేబర్ కిందా అనేక మంది కార్మికులకు ప్రోత్సహకాలు కూడా సుష్మా అందించారు.సుష్మా ప్రస్తుతం అమెరికాలో ఒక ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

శుభం మెడికల్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో ఇందిరాసెంటర్‌లో నూతనంగా తండుహరికృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం మెడికల హాల్‌ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి ప్రారంభి ంచారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల మందులను అందు బాటులో ఉంచాలన్నారు. తక్కువ లాభాలతో విక్రయించి షాపు ప్రారంభించిన ఉద్దేశాన్ని నిలబెట్టుకోవాలన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న హుజూర్‌నగర్ పట్టణానికి ఈ విధమైన మందుల దుకాణాల అవసరం ఎంతో ఉందన్నారు.అనంతరం తండు హరికృష్ణను ఎమ్మెల్యే అభినందిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్,పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,సాముల శివారెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, తండు సాయిరాంగౌడ్, తండు ప్రసాద్, మాజీ సర్పంచ్ గొట్టే వెంకటరామయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ జక్కుల వెంకయ్య, బెక్కం అజయ్‌కుమార్, చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, పండ్ల హుస్సేన్, రమ్య, రామిరెడ్డి, అప్పారావు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం మర్రికుంటతండా గ్రామ పంచాయితీకీ చెందిన బానోతు టీక్య భార్య రాజీకి రెండు కిడ్నీలు చెడిపోయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చికిత్స నిమిత్తం రూ.2.50లక్షల ఎల్‌ఓసీ చెక్కును శుక్రవారం తన నివాసంలో అందజేశారు.చెక్కును మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు టీక్యాదంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

'హరీశ్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతుబంధు డబ్బులు ఆపి ఏసీరూంలో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించింది అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం పాటు పడుతున్న ఉద్యోగులను హరీష్ రావు అవమానించడమే అని తెలిపారు.రైతుబంధు చెల్లింపునకు ఉద్యోగులు వ్యతిరేకం కాదన్నారు..ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు గోపి,కిషన్, లస్కర్, మక్లా నాయక్, శ్రీను, సైదా నాయక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం మార్చి 09, 2024 www.navatelangana.com

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ- దేవరకొండ

సీపీఎస్ విధానం రద్దు చేయాలని తెలంగాణ సీపీఎస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శిరందాసు రాందాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాలెండర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉద్యోగ ఉపాధ్యాయునిలను శాలువా లతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల లోపు పాత పెన్షన్ విధానాన్ని అమలు విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ సింగ్ ఠాకూర్, జిల్లా మహిళా కన్వీనర్ భూలక్ష్మి, ఉద్యోగ ఉపాధ్యాయులు కె.జ్యోతి, శ్రీదేవి, ఎస్.కవిత, ఎస్.జ్యోతి, సంధ్యకవిత, అలివేలు . లావణ్య,నూర్జహాన్, ఫాతిమా , శశికుమార్, శ్రీను నాయక్,ఫకీర్ నాయక్, దయాకర్,మోతిలాల్, చిన ముత్యాలు, సతీష్, ప్రశాంత్, శేఖర్,శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ లేనిదే మానవ జీవితం లేదు

నవతెలంగాణ- నల్గొండ టౌన్



స్త్రీ లేనిదే మానవ జీవితం లేదని 48 వ వార్డు కౌన్సిలర్ యమ కవితా దయాకర్ అన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా క్లీన్ హెూమ్ - గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిలరు సహకారంతో వార్డులో మహిళ పారిశుధ్య కార్మికులకు, వార్డులోని మహిళా మణులకు సన్మానం చేసి మాట్లాడారు. మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్త్రీ అమ్మగా, చెల్లిగా, భార్యగా, వారి ప్రేమను పంచుతూ, కుటుంబము ఆదర్శవంతమైన సమాజం నిర్మించుటలో ప్రముఖ పాత్ర పోషించేదే స్త్రీ అన్నారు. మణిరాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య మహిళా కార్మికులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశా వర్కర్లు, వార్డులోని మహిళామణులు పాల్గొన్నారు.



రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జరిగిన ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో నిర్వహించిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలవుతున్నప్పటికీ రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతుబంధు మూడెకరాల వరకు మాత్రమే రైతాంగానికి డబ్బులు వేశారని, మిగిలిన రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వలేదన్నారు. ఎండిపోయిన వరిపంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా మల్లు నాగార్జున్‌రెడ్డి ఎన్నిక

సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని 11 వార్డు రాయినిగూడెంకు చెందిన మల్లు నాగార్జున్‌రెడ్డిని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా, జిల్లా సహాయ కార్యదర్శిగా మునగాల మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన షేక్‌సైదాను ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండావెంకట్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులుకొప్పుల రజిత, కందాల శంకర్‌రెడ్డి, మందడిరాంరెడ్డి, దేవరం వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం,షేక్ సైదా, యానాలసోమయ్య, దండ శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి శేఖర్‌రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి,నారాయణ వీరారెడ్డి,రెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి అన్నారు.శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో సగం భాగం ఉన్న మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా అభివృద్ధి సమాజాభివృద్ధికి సంకేతం అన్నారు మహిళ రిజర్వేషన్ బిల్లును కేంద్రం పార్లమెంటులో ఆమోదించి మహిళల గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య, మహిళా సిబ్బంది, పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి అనురాధ కిషన్‌రావు,ఎంపీపీ గూడెం శ్రీనివాస్,సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి దొంతగాని శ్రీనివాస్,చావా కిరణ్మయి, గిరిజకుమారి పాల్గొన్నారు

నూతనకల్: మహిళలు అన్ని రంగాలలో రాణించి సమాజ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ మహేశ్వరం చంద్రకళ అన్నారు.మండలకేంద్రంలో ఆశావర్కర్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాలాజీనగర్‌లోని వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం కల్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, ఎస్‌కె.జహీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

రమేశ్‌రెడ్డికి మళ్లీ హ్యాండిచ్చిన అధిష్టానం

నల్గొండ ఎంపీగా రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఏఐసీసీ అగ్రనేతల హామీతో అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ ఉపసంహరించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డికి అధిష్టానం మరోసారి హ్యాండ్ ఇచ్చింది.ఇందుకు ప్రధాన కారణం నల్లగొండ ఎంపీగా తాను పోటీ చేస్తానని మాజీమంత్రి, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి ప్రకటించారు.కాగా నల్లగొండ ఎంపీ టికెట్‌ను రఘువీర్‌రెడ్డికి కేటాయిస్తూ ఏఐసీసీ శుక్రవారం ప్రకటించింది.ఈ ప్రకటనతో రమేశ్‌రెడ్డి పరిస్థితి సంకటంగా మారింది.ఇదిలావుండగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ ఆశించి భంగపడ్డ రమేశ్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేతలు పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి బుజ్జగించిన విషయం తెల్సిందే.అదేవిధంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రోహిత్‌చౌదరి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పటేల్ రమేష్‌రెడ్డికి నల్లగొండ ఎంపీ స్థానం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆయన నామినేషన్ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఇదిగాక ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరెడ్డిలు కూడా రమేశ్‌రెడ్డికి ఎంపీ స్థానం కేటాయింపుపై తమకు అభ్యంతరం లేదని వారు లిఖిత పూర్వకంగా హామీలు ఇచ్చారు.రాష్ట్ర నాయకత్వం, అధిష్టాన వర్గం సూచనలను గౌరవించి అభ్యర్థిత్వాన్ని ఉపసంహ రించుకున్న రమేశ్‌రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కూడా అభినందించారు.దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. కాగా దామోదర్‌రెడ్డి



స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు.రమేశ్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయుల్లో కొంతమంది ఎన్నికల్లో సహకరించకపోవడంతోనే దామోదర్‌రెడ్డి ఓటమి చెందారని ఆయన వర్గీయులు విమర్శిస్తూ వస్తున్నారు. ఇదిలావుండగా గత 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా రమేష్‌రెడ్డికి టికెట్ దక్కని విషయం తెల్సిందే.ఆనాడు కూడా నల్లగొండ ఎంపీ టికెట్ ఇస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇవ్వడంతో ఆయన నామినేషన్‌ను విరమించుకున్నారు.కాగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా పోటీ చేయడంతో రమేశ్‌రెడ్డికి అధిష్టానం ఆనాడు మొడిచెయ్యి చూపిన విషయం తెల్సిందే.తిరిగి 2023 డిశంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా రమేష్ రెడ్డి కి సూర్యాపేట టిక్కెట్ కేటాయింపులో మొండి చేయి చూపింది.ఇదే సమయంలో నల్గొండ యంపీ టిక్కెట్ ఇస్తామని చెప్పిన అది నాయకులు మళ్లీ మరోసారి భారీగా హ్యాండ్ ఇచ్చారు. టికెట్ విషయంలో ఆయనకు అన్యాయం జరుగుతుందా అని ఆయన వర్గీయులు ఊహించిన ఆందోళన ప్రస్తుతం నిజమైంది. కాంగ్రెస్ సముద్రం లాంటిదని ఇందులో ఏదైనా సాధ్యమే అనే నానుడి నెలకొంది. ఈ క్రమంలో ఆయనకు అధిష్టానం మరోమారు హ్యాండ్ ఇచ్చింది. కాగా తన స్నేహితుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నమ్మి 2016 లో టీడీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెల్సిందే.ఇక 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సూర్యాపేట టిక్కెట్ కోసం ఆశించారు.ఇందుకు రేవంత్‌రెడ్డి కూడా రాహుల్‌గాంధీ వద్ద టికెట్ కోసం గట్టిగా పట్టు బట్టారు.కాగా సీనియర్ అయిన దామోదర్‌రెడ్డికి సూర్యాపేట టికెట్ కేటాయించిన విషయం తెల్సిందే. ఇదే సమయంలో రమేశ్‌రెడ్డికి నల్లగొండ ఎంపీ టిక్కెట్ ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.ఆ తర్వాత కాలానుగుణంగా రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు కావడంతో ఈసారి టికెట్ తనకు కన్ఫర్మ్ అని రమేష్‌రెడ్డి భావించారు. ఇందుకుగాను టికెట్ కోసం ఢిల్లీలో కూడా ఫైట్ చేశారు.చివరికి టిక్కెట్ దామోదర్‌రెడ్డికి దక్కిన విషయం తెల్సిందే. అప్పుడు కూడా నల్లగొండ ఎంపీ టికెట్ ఇస్తామని రమేశ్‌రెడ్డిని బుజ్జగించారు.కానీ ఇచ్చిన హామీని మాత్రం అధిష్టానం విస్మరించింది.దీంతో ఆయన వర్గీయులు అసంతృప్తిగా ఉన్నారు.ఇక మొదటి నుంచి ఇప్పటి వరకు తను నమ్ముకున్న స్నేహితుడు, సీఎం రేవంత్‌రెడ్డిపైనే రమేశ్‌రెడ్డి గంపెడాశలు పెట్టుకున్నారు.రానున్న కాలంలో ఏదైనా ప్రోటోకాల్ పదవి దక్కక పోతుందా అని ఆయన వర్గీయులు ఆశతో ఎదురు చూస్తున్నారు. మున్ముందు ఏం జరగనుందో వేచిచూడాలి.

ఘనంగా శివరాత్రి వేడుకలు

- శివనామస్మరాలతో మార్మోగిన శివాలయాలు
- కిటకిటలాడిన దేవాలయాలు
- ప్రత్యేకపూజలు నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- దేవాలయాల వద్ద భారీ బందోబస్తు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఓం నమః శివాయ' అనే శివ నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయ పాలక మండలి సభ్యులు అధికారులు దేవస్థానాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు వేకువజాము నుంచే ఆ పరమేశ్వరుని సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పానగల్ లో గల పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలతో పాటు పట్టణంలోని ఆయా దేవాలయాలలో శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు.. తెల్లవారుజామున 3 గంటలకే సర్వదర్శం, ఉదయం 4 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు భవనములు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, శివరాత్రి పర్వదినం సందర్భంగా ఛాయా, పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వీరికి పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

పరమశివుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఛాయా, పచ్చల సోమేశ్వర స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కంచర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కలగకుండా డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో 200 పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో భక్తులకు బస్టాండ్, గడియారం సెంటర్, భాస్కర్ టాకీస్ హైదరాబాదులో వీటీ కాలనీల నుండి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఛాయా సోమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణానికి నలగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. పచ్చల సోమేశ్వర ఆలయంలో ఆలయ చైర్మెన్ సూర మహేష్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్నారు. శనివారం తెల్లవారు జామున 4.30 గంటలకు స్వామి వార్ల పల్లకి సేవ, అగ్నిగుండాల కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం తెప్పోత్సవం, పల్లవింపు సేవ మొదలైన కార్యక్రమాలు జరపనున్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఛాయా సోమేశ్వర ఆలయ చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి, సభ్యులు తిరుమల్ రెడ్డి, ఆలయాల అర్చకులు, మెంబర్లు పాల్గొన్నారు.



నల్లగొండలో...



పెద్దవూరలో..

మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు

మిర్యాలగూడ : మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో పలు గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు తెల్లవారు జామునుంచే దర్శించుకొని పూజలు చేశారు. యాద్గార్‌పల్లి గ్రామంలోని శ్రీపార్వతీ వర్ధిని సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జిల్లా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.

దామరచర్ల మండలంలోని వాడపల్లిలో కృష్ణా, మూసీ నదుల సంగమం వద్ద కొలువైన శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయం, శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, దామరచర్ల మండల కేంద్రంలోని త్రిలింగేశ్వర ఆలయాలకు భక్తులు తెల్లవారు జామునుంచే పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, విజయసింహారెడ్డిలు స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. త్రిలింగేశ్వర ఆలయం ప్రాంగణంలో సుమారు 6వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ పునర్‌నిర్మాణానికి దామరచర్ల గ్రామానికి చెందిన పడిగపాటి శంభిరెడ్డి, మంగమ్మ దంపతులు రూ.లక్ష విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సాయంత్రం అర్చకులు భైరవబట్ల శ్రీసీతారామశాస్త్రి శ్రీపార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్లు కొందూటి సిద్దయ్య, పొదిల శ్రీనివాస్, నాయకులు బాల సత్యనారాయణ, రాంరెడ్డి, అర్చకులు దాసారం నాగేంద్ర ప్రసాద్‌శర్మ, సాంబశివరావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని పినవూర గ్రామం లో శ్రీ రామ కోటేశ్వరి స్వామి శివాలయంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్ సీ తేర చిన్నపరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తేరా చిన్నపరెడ్డి మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకొని రాష్ట్ర ప్రజలు, ఉమ్మడి నల్గొండ జిల్లా, సాగర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

శివాలయం లో అన్నదానం ప్రారంభించిన కర్నాటి

మండలంలోని బట్టుగూడెం గ్రామం లో శ్రీ ఇష్టకామేశ్వర స్వామి ఉత్సావాలలో భాగంగా మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు మండలం లోని పులిచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ గడ్డం పల్లి రవీందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, స్థానిక ఎంపీటీసీ కత్తి రమణమ్మ ముత్యాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, జిల్లా నాయకులు గాలి సైదిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మురళీ కృష్ణ యాదవ్, గుంటుక కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



చింతపల్లిలో...

ఎన్ఆర్ఐ రవీందర్ రెడ్డి పూజలు



మిర్యాలగూడలో...

మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమకారులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి దంపతులు శుక్రవారం బట్టుగూడెం గ్రామం లో వెలసిన శ్రీ ఇష్ట కామేశ్వర స్వామి మహా శివరాత్రి ఉత్సావాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చామాకూరి పెద్ద లింగారెడ్డి, జిల్లా నాయకులు గాలి సైదిరెడ్డి, పాల్గొన్నారు.

చింతపల్లి : మండలంలోని గడియ గౌరారం గ్రామంలో శుక్రవారం శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉజ్జిని లక్ష్మీ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీవనమణి మల్లయ్య, ఈదుల ప్రియాంక గిరిబాబు, విష్ణు సాయి కాటన్ ఇండస్ట్రీస్ అధినేత విష్ణుదంపతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండలంలోని రంగుడ్ల గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీశ్రీశ్రీ భగుడు పంచాయితన శివాలయంలోమహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి . భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి భోళాశంకరుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో నల్గొండ జిల్లా ఎఎస్పీ రాములు నాయక్ తోపాటు ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆంగోత్ బాలునాయక్ , గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోతు పాండు నాయక్, మాజీ సర్పంచ్ లీలా వతి కోట్యానాయక్ , మాజీ ఉప సర్పంచ్ బాబురావు, ఇరిగేషన్ రిటైర్డ్ అధికారి సర్దార్ , నరి నాయక్, గ్రామ పెద్దలు హరి నాయక్, మంగ్తానాయక్ , హరినాయక్ , శంకర్ , పాండునాయక్ ,కిషన ,సర్దార్ ,పంతు , హేమ , స్వామి, మహేష్ , భాషా, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు



చిట్యాలలో..

చిట్యాల టౌన్ : మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకొని చిట్యాల పట్టణ కేంద్రంలో గల శివాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు, శివలింగానికి పాలాభిషేకం నిర్వహించి ,చిట్యాల పట్టణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, శివాలయం దేవస్థాన కమిటీ చైర్మెన్ రంగా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిట్ట చంద్రకాంత్ ,గంటా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: కాంగ్రెస్ అధిష్టానం నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డికి టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదేవిధంగా నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలవాలని శుక్రవారంనాడు నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శివాలయంలో నందికొండ మూడో వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కేతపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో, మండల కేంద్రంలో శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గుడివాడ గ్రామంలోని శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. మహా శివునికి అభిషేకం పూజలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకుని శివాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. ప్రజలు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.